పత్రికా ప్రకటన కాకినాడ, డిశంబర్ 05, 2018.

స్టేట్ కన్వర్జన్స్ నిధుల నుండి ఉపాధి పనులకు రూ.100 కోట్లు

- జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా.

జిల్లాలో ఉపాధి హామీ పనులకు మెటీరియల్ కాంపోనెంట్‌గా స్టేట్ కన్వర్జన్స్ ఫండ్ నుండి రూ.100కోట్లు మంజూరైనట్లు జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా తెలిపారు. బుధవారంనాడు కాకినాడ కలక్టరు క్యాంప్ కార్యాలయంలో ఉపాధి హామీ పనుల అమలును సంబంధిత శాఖలు ఇంజనీరింగ్ అధికారులతో కలక్టరు సమీక్షించారు. జిల్లాలో ఈ నిధులను వినియోగించి సీసీ రోడ్లు, బిటి రోడ్లు, డబ్ల్యూబిఎమ్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైయినేజ్ పనులకు వినియోగించాలని కలక్టరు సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలోని రంపచోడవరం, చింతూరు ఐటిడిఏల పరిధిలో చేపట్టే పనులను ఖరారు చేయాలని ఐటిడిఏ పిఓ లను కలక్టరు ఆదేశించారు. ఈ పనులను ఒక నెలలోపులో మొదలు పెట్టాలని కలక్టరు సూచించారు. జిల్లాలో ఉపాధి హామీ పనుల ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు కూలీల వేతనంగా 339.29 కోట్లు ఖర్చు చేసి 5,77,465 మందికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా 163.7 లక్షలు పని దినాలు కల్పించామని, ఉపాధి హామీ ద్వారా 207.26రూపాయలు సరాసరి వేతనం చెల్లించడం జరిగిందన్నారు. జిల్లాలో 16,479 కుటుంబాలకు 100 రోజులు పైగా ఉపాధి కల్పించడం జరిగిందని, అదే విధంగా 264.45 కోట్లు మెటీరియల్ కాంపోనెంట్ కోసం 21.86 కోట్లు కంటిజెంట్ వ్యయం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 564 కిలో మీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టడం లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 556 కిలో మీటర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో జిల్లాలో కాపు భవనాలు, తహశీల్దారు కార్యాలయ భవనాలు, సామాజిక భవనాల నిర్మాణ పనులను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలక్టరు సమీక్షించారు. జిల్లాలో 20.65 కోట్ల వ్యయంతో 42 కాపు భవనాలు, 13.80 కోట్లతో 52 సామాజిక భవనాలు మంజూరు చేయడం జరిగిందని, ఈ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కలక్టరు ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల మరమత్తులకు కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఈ మరమత్తులను పంచాయతీ రాజ్ మరియు ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు ఈ పనులను వెంటే మొదలు పెట్టాలని కలక్టరు సూచించారు.

కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలి.

కాకినాడ సామాన్య ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా చేపడుతున్న వివిధ పనులు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని కలక్టరు కార్తికేయ మిశ్రా సూచించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులను వివిధ వార్డుల ప్రత్యేకాధికారులతో కలక్టరు సమీక్షించారు. ఆసుపత్రి అభివృద్ధి పనుల కోసం 28.52 కోట్ల వ్యయంతో వివిధ పనులు ప్రతిపాదించడం జరిగిందని, వీటిలో బయో కెమిస్ట్రీ ల్యాబ్ పనులు పూర్తయ్యాయని, ఫైర్ ఫైటింగ్, వెహికల్ పార్కింగ్, భద్రతా, కిచెన్, సివిల్ మరియు ఎలక్ట్రికల్ రిపేరు వర్కులు, టాయిలెట్ మరమత్తులు వంటి పనులు పురోగతిలో వున్నాయని తెలిపారు. అదే విధంగా సర్జికల్ బ్లాక్, శానిటరీ పనులు, మెడికల్ బ్లాకు, క్యాన్సరు విభాగం, ఎమర్జెన్సీ బ్లాకు, ఎస్‌టిపి వంటి పనులు చేపట్టవల్సి ఉందని అధికారులు కలక్టరుకు వివరించారు. ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్, సర్జికల్ బ్లాక్‌లో సివిల్ వర్క్సు టెండరు స్థాయిలో వున్నాయని అధికారులు వివరించారు.

ఈ సమావేశంలో జేసీ-2 సీహెచ్.సత్తిబాబు, డిఆర్ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, డ్వామా పిడి జి.రాజకుమారి, జీజీహెచ్ సూపరింటెండెంట్ రాఘువేంద్రరావు, డిపిఓ ఆనంద్, సిపిఓ రత్నంబాబు, ఆర్ అండ్ బి ఎస్ఈ పి.డి విజయ కుమార్, పంచాయతీ రాజ్ ఎస్ఈ ఎమ్.నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సీహెచ్.అప్పారావు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ చే జారీ)